విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 24 నవంబరు 2024 8 పేజీలు

సిపిఐ శత జయంతి ఉత్సవాలకు

పార్టీ శ్రేణులు సన్నద్ధం కండి

– రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకోసం పోరాటలకు పదును పెట్టండి

స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారి కుట్రలను ఎదిరించి సంపూర్ణ స్వాతంత్ర్య పోరాటం కోసం జైళ్లు జీవితాలను సైతం లెక్క చేయక పోరాడిన పోరాట స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేయాలని పి.హరినాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

వార్త మెయిన్‌లో

అందరికి తాగునీరు అందేలా చర్యలు

లీక్‌లను పూర్తి చేస్తాం

: ఎఈ పి.ఉమమహేశ్వరి

...... వార్త 2లో ......

విద్యుత్ తీగలు తగిలి

ఏనుగు మృతి

విశాలాంధ్ర – చిన్నగొట్టిగల్లు:

చిన్న గొట్టిగల్లు మండలం దేవపట్ల వారి పల్లిలో విద్యుత్ తీగల తగిలి ఏనుగు మృతి చెందిన ఘటన శని వారం వెలు గులోకి వచ్చింది. గత కొద్దిరోజులుగా పులిచెర్ల అటవీ ప్రాంతం నుంచి చిన్నగొట్టిగల్లు పరిధిలోకి ఏనుగుల మంద వచ్చింది. ఈ క్రమంలో శుక్రవారం అర్ధ రాత్రి రైతులు పంట పొలాలు కాపాడు కోవడానికి

2

భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

– తిరుచానూరు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టిటిడి ఈవో సమీక్ష

విశాలాంధ్ర – తిరుపతి: తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి, పోలీస్, తిరుచానూరు రెవిన్యూ అధికారులకు సూచించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతీ గెస్ట్ హౌస్ లో టిటిడి తిరుపతి జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తదితర అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు.

తరువాయి 2లో

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచాలి

పాఠశాలలో సమస్యలపై తల్లిదండ్రుల నుండి అభిప్రాయ సేకరణచేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర – చిత్తూరు: విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంచే విధంగా కృషి చేయాలని, పాఠశాలలో విద్యార్థులకు అసెస్మెంట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో ఎంఈఓలు, తహశీల్దార్ లు, ఎంపిడిఓ లు కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం నిర్వహణ పై జిల్లా కలెక్టర్ శనివారం జిల్లా సచివాలయం నుండి డిఈఓ వరలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణా రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మిలతో కలసి మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓ లు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

2

నాడు కళకళ... నేడు విలవిల

తరువాయి 2లో

విశాలాంధ్ర – వాకాడు:

మాజీ ముఖ్యమంత్రి స్వగ్రామం, మండల కేంద్రమైన వాకాడు నడిబొడ్డులో ఆర్టీసీ బస్టాండు శిథిలావస్థకు చేరికొని నిలువ నీడలేక ప్రయాణి కులు నానా అవస్థలు పడుతున్నారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి మొదటి సారిగా రెవెన్యూ శాఖా మంత్రిగా పనిచేస్తూ తన స్వగ్రామమైన వాకాడులో ఆనాడు నిర్మించిన ఆర్టీసీ బస్టాండు ఈనాటికీ మరమ్మతులకు నోచుకోక ఈ బస్టాండ్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ప్రయాణికులు బస్టాండ్ లోనికి వెళ్లి నిలబడాలంటే పెచ్చులు ఊడి పైన పడతాయోనని భయపడుతున్నారు. బస్టాండ్ ఆవరణ మొత్తం గుంతలు ఏర్పడి వర్షం వస్తే చెరువుని తలపిస్తోంది.

- శిథిలావస్థకు చేరుకున్న ఆర్టీసీ బస్టాండ్
- నాడు వందల మంది ప్రయాణికులతో కళకళలాడిన వాకాడు బస్టాండ్
- నేడు నిలువ నీడ లేక వెలవెల పోతున్న వైనం
- మాజీ ముఖ్యమంత్రి స్వగ్రామం
- వాకాడు బస్టాండులో నిలువ చోటు లేక అవస్థలు పడుతున్న ప్రయాణికులు

నాడు కళకళ... నేడు విలవిల

(మొదటి పేజీ తరువాయి) దీనితోపాటు ఆవరణమంతా కంపచెట్లు, పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో చుట్టుపక్కల కాపురాలు ఉండేవారు ఈ చెట్ల చాటుగా చేసుకుని బహిర్భూమికి వెళ్తుంటారని దీనివల్ల పందులు ఈ చెట్లలో సంచరించటం వలన ప్రయాణికులు పలు పర్యాయాలు బస్టాండులో ఉన్న సమయంలో పందులు దాడులు జరపడంతో ప్రయాణికులు గాయాలు పాలైన ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఆర్టీసీ డిపో వాకాడు పరిధిలో ఉండి కూడా బస్టాండ్ కనీసం మరమ్మతులకు కూడా నోచుకోకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆనాడు ప్రతిరోజూ వందల మందితో కళకళ లాడిన వాకాడు ఆర్టీసీ బస్టాండు ఈ నాడు ఈ స్థితికి వచ్చిందని, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి స్వగ్రామమై ఉండి కూడా ఇంత దౌర్భాగ్య స్థితిలో ఆర్టీసీ బస్టాండు ఉండడంపై, ఈ గ్రామ దుస్థితిపై ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సింహపురి రీజినల్ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న సన్నారెడ్డి సురేష్ రెడ్డి ఈ బస్టాండ్ పై దృష్టి సారించి మరమ్మతులు చేయించి బస్టాండులో ప్రయాణికులకు చోటు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అభ్యసన సామర్థ్యాలను పెంచాలి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన జరుగుతున్నదని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచేలా మెరుగైన బోధన విధానం ఉండాలని తెలిపారు. బోధన విధానం పర్యవేక్షణలో విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, హాస్టల్ విద్యార్థికి అసెస్మెంట్ కార్డులు ప్రభుత్వం ద్వారా అందుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలలకు ఆహ్వానించి కార్డులను అందించాలన్నారు. జిల్లా స్థాయి నుండి మండల స్థాయికి కార్డుల పంపిణీ ఉంటుందని, పాఠశాలలకు కార్డులు అందిన తరువాత విద్యార్థుల వివరాలను ఉపాధ్యాయులు కార్డు పై నమోదు చేయాల న్నారు. కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లు పాఠశాల స్థాయిలో హెచ్ ఎం లు బాధ్యత తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విద్యార్థుల అసెస్మెంట్ కార్డుల పై ప్రభుత్వ రాజముద్ర తప్ప మరే ఫోటో ముద్రించబడదన్నారు. కార్యక్రమానికి తల్లిదండ్రులను పాఠశాలలకు ఆహ్వానించాలని పాఠశాలలో విద్యా విధానం, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం విధానం, తాగునీరు, పారిశుధ్యం, రక్తహీనత, తదితర సమస్యలను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అభిప్రాయ సేకరణ చేసి సమస్యలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని, ఎంఈఓతో పాటు తహశీల్దార్, ఎంపిడిఓ లు కూడా పాల్గొనాలని, సచివాలయ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. పూర్వ విద్యార్థులను కూడా కార్యక్రమానికి ఆహ్వానించవచ్చున్నారు. వైద్య శాఖ ద్వారా రాష్ట్రీయ బాల స్వస్థ కింద విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని, కార్యక్రమ సందర్భంగా మెడికల్ కార్డులను అందించడం జరుగుతుందని, ఈ విషయం పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపిడిఓలు పాఠశాలను మ్యాపింగ్ చేసి ప్రజా ప్రతినిధులకు పాఠశాలలో జరిగే కార్యక్రమాల సమాచారం అందించాలన్నారు. పాఠశాల స్థాయిలో పేరెంట్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు.

ఏనుగు మృతి

(మొదటి పేజీ తరువాయి) ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి ఏనుగు మృతి చెందిన సమా చారం అందుకున్న అట వీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకు న్నారు.గత కొంత కాలంగా రైతుల పంట పొలాలను ఏనుగుల నష్టం చేస్తున్న అధికారులు పట్టించు కోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు.

తాగునీరు అందేలా చర్యలు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: 'తాగునీరు కావలంటే వారం ఆగాల్సిందే' అనే వార్త 'విశాలాంధ్ర' జాతీయ దినపత్రికలో శనివారం ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారిణి పి. ఉమమహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి మధు దొరవారిసత్రం మండల పరిధిలోని మీజూరు, వేలుకాడు, కారికాడు గ్రామాలలోని నీటి మోటార్‌లను పరిశీలించారు. అనంతరం ఎఈ ఉమ మహేశ్వరి మాట్లాడుతూ మీజూరు గ్రామం సమీపంలోని రెండు పైపులకు లీకులు ఉన్నట్లు గుర్తించామని, వాటికి వెంటనే మరమ్మతులు చేసి అందరికి తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యంగా నాగినేరు గ్రామంలో కొందరు లోతైన సంపులను తవ్వుకోవడం ద్వారా నీరు అందడం లేదన్నారు. అలాంటి వారికి నోటీసులు అందించి సంపులను తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైతే మెట్ట ప్రాంతాలలో నీరు అందడం లేదో వారికి గేట్‌వాలును ఏర్పాటు చేసి నీరు అందిస్తామన్నారు.

భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా టిటిడి ఈవో మాట్లాడుతూ 6వ తేదీన నిర్వహించనున్న పంచమీ తీర్థం రోజున భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని, పుష్కరిణిలో తోపులాటలు జరుగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా పోలీసులు, విజిలెన్స్ అధికారులు సమన్వయం చేసుకోవాలి సూచించారు. తిరుచా నూరు అమ్మవారి బ్రహ్మోత్స వాల్లో వాహన సేవల అనంతరం భక్తులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా తిరుపతి వచ్చేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరమైన వైద్య బృందాలు, బారికే డ్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ప్రాం తాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, మొబైల్ ఫైర్ సేఫ్టీ, ప్రాథమిక చికిత్స వైద్య బృందాలు, సైన్ బోర్డ్ లు, భక్తుల తాకిడికి తగ్గట్టుగా అన్నప్రసాదాల పంపిణీ చేపట్టాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయ మీటింగ్ లు ఏర్పాటు చేసుకుని భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో టిటిడి ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, సీఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, హెల్త్ ఆఫీసర్ సునీల్, తిరుపతి, తిరుచానూరుకి చెందిన పోలీసు, రెవిన్యూ తదితర అధికారులు పాల్గొన్నారు.

నల్లయ్య బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ : మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా మించల నల్లయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన శ్రీకాళహస్తి పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేసాడు. బదిలీలో భాగంగా శ్రీకాళహస్తి తాసిల్దార్ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయంనకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలకు.. ప్రభుత్వానికి అనుసంధానకర్తగా ఉంటూ విధులను సక్రమంగా.. సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. కాగా బాధ్యతలు తీసుకునే ముందు తాసిల్దార్ సుబ్రహ్మణ్యం మర్యాదపూర్వకంగా కలిశానన్నారు. తహసిల్దార్ ఆదేశించిన ప్రకారం రెవెన్యూ సమస్యలు పై నా సేవలు పూర్తిస్థాయిలో మండల ప్రజలకు అందిస్తానన్నారు. కార్యాలయమునకు సమస్యలతో వచ్చిన ప్రతి ఒక్కరికి సమస్యాత్మకంగా లేనటువంటి పని చేయడానికి సర్వశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

డిగ్రీ కళాశాలలో ఓటర్ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : స్థానిక ఎస్ వి ఎస్ ఎస్ సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సూళ్లూరుపేట , నందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఎల్ .బి . శంకర్ శర్మ అధ్యక్షతన ఓటర్ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథి సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ ,కె .చిన్నయ్య విచ్చేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఓటర్ నమోదు కార్యక్రమం ఆవశ్యకత, ఓటు హక్కు వినియోగం గురించి కమిషనర్ తెలియజేశారు. ఈ సభకు విద్యార్థిని ,విద్యార్థులు, అధ్యాపకులు మరియు మున్సిపల్ సిబ్బంది హాజరై కార్యక్రమం జయప్రదం చేసినారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది విద్యార్థులు కాలేజీ కోఆర్డినేటర్ ఆర్. శరత్ బాబు ఆధ్వర్యంలో ఓటు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమం రాజనీతి శాస్త్ర ము, లెక్చరర్ , పి. రాజు ఆధ్వర్యంలో జరిగింది.

ఎరువు, పురుగు మందు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -పిచ్చాటూరు : పిచ్చాటూరు మండల కేంద్రంలో వివిధ ఎరువులు,పురుగు మందుల దుకాణంలో శనివారం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.అగ్రికల్చర్ కమిషనర్ గుంటూరు వారి ఆదేశాల మేరకు పిచ్చాటూరు మండలంలో శ్రీ కాళహస్తి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ముందుగా షాపులోని ఎరువులు, పురుగు మందులకు సంబంధించిన నాణ్యతను పరిశీలించారు. అలాగే ధరల పట్టికను, రిజిస్టర్లను బిల్లు పుస్తకాలు, లైసెన్స్, ఇన్వాయిస్ మొదలైన రికార్డులను, అనంతరం గోదాంలో ఉన్న ఎరువు నిల్వలను పరిశీలించారు.అలాగే రైతులకు ఎమ్మార్పీ రేటుకే విక్రయించాలని సూచించారు.కాలం చెల్లిన మందులను అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు మండల వ్యవసాయ అధికారి సి. సంజీవరెడ్డి పాల్గొన్నారు.

90 లీటర్ల సారా స్వాధీనం.. ఒకరు అరెస్ట్

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని పూజగనపల్లి ప్రాంతంలో ఎక్సైజ్ సీఐ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహిస్తుండగా పూజగనపల్లి క్రాస్ వద్ద సూపర్ ఎక్సెల్ ఏపి డ్యూటీ లో నలగుట్లపల్లి తాండాకు చెందిన బాలాజీ నాయక్ 90 లీటర్ల సారతో పట్టుబడడం జరిగింది ఆయనను అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినట్లు సిఐ సురేష్ రెడ్డి తెలిపారు సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం విక్రయించిన నల్లగుట్లపల్లి తండాకు చెందిన బుడ్డన్న నాయక్ పెద్ద తండా కు చెందిన భూక్య శంకర్ నాయకులు తాసిల్దార్ రాము ఎదుట హాజరపరిచి బైండోవర్ చేయడం జరిగిందన్నారు అక్రమంగా సార విక్రయించిన బెల్లాపు నిర్వహించిన వారిపై పిడిఎఫ్ నమోదు చేయడం జరుగుతుందని సీఐ సురేష్ రెడ్డి హెచ్చరించడం జరిగింది. మండలంలో ఎక్కడ అయినా సరే సారా మద్యం విక్రయిస్తున్నట్లు తెలిస్తే మాకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

లాక్డ్ హౌస్ మానిటరింగ్ పై అవగాహన కల్పించిన ఎస్సై

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండల ప్రజలకు లాక్డ్ మానిటరింగ్ హౌస్ పై ఎస్సై రామ్మోహన్ అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాల నుండి ఇళ్లను కాపాడడం కోసం అలారం సౌండ్ తో కూడిన తాళాలను కొనుక్కుని వాడుకోవాలని అన్నారు, తద్వారా దొంగతనాల నుండి రక్షణ పొందవచ్చు అని తెలిపారు, ఎవరైనా దొంగలు దుండగులు గానీ తాళాలు పగలగొట్టాలనుకుంటే అలారం సౌండ్ రావడంతో అప్రమత్తం కావచ్చు అన్నారు, అదేవిధంగా నిర్మానుష్య ప్రదేశంలో గల ఇళ్లకు సిసి కెమెరాలు కూడా తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు, ఈ విధంగా మరింత భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు, అదేవిధంగా మీ గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించినట్లైతే వెంటనే మాకు టోల్ ఫ్రీ నెంబర్ 100 కు గాని లేకపోతే సెల్ నెంబరు 94407 96712 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అప్పుడే దొంగతనాలను అరికట్టగలమని అన్నారు.

ఝార్ఖండ్ విజయంతో కాంగ్రెస్ సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జార్ఖండ్‌లో కాంగ్రెస్ మరోసారి విజయం సాధించడం... వయనాడ్ లో ప్రియాంక గాంధీ 4లక్షలకు పైగా మెజార్టీ సాధించి మొదటి సారే ప్రత్యక్ష ఎన్నికల్లో విజయ దుంధుబి మోగించడంతో శ్రీకాళహస్తిలో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంబరాలు చేశారు. ఇందులో భాగంగా వారు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా దామోదరంరెడ్డి మాట్లాడు తూ... జార?ండ్, వయనాడ్ విజయం ప్రజలది అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ విజయపరంపర కొనసాగుతు ందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాని, కరీముల్లా, నవీన్, ఆంటోనీ, ముని రాజా, తిరుపాల్, చందు, మారి, సంతోష్, అరుణ్, శంకర్, రఫీ, ఆన్సర్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యలనాడుచెరువు కాలువపై ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం ఎంఎంవాడ సచివాలయ పరిధిలో అయ్యలనాడు చెరువు కాలువపై ఉన్న ఆక్రమణలను శనివారం అధికారులు తొల గించారు. ఈ కాలువపై వైసీపీ హయాంలో అక్రమ కట్టడాలు ఎక్కువయ్యాయి. ఈ కారణ ంగా వర్షపు నీరు పోవడం ప్రశ్నార్థకంగా మారింది. ఈ అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు ఎక్కువగా రావడంతో తొలగించాలని పురపాలక సంఘ అధికారులు నిర్ణయించారు. పుర పాలక సంఘ కమిషనరు బీఎస్ గిరికుమార్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారిణి వి.శారద తన సిబ్బందితో వెళ్లి అయ్యలనాడుచెరువు కాలువపై ఉన్న ఆక్రమణలు తొలగించారు. ఆక్రమణల తొలగింపు సందర్భంగా శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ వెంకటేశులు తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆక్రమణల తొలగింపు సమయంలో ఓ వ్యక్తి తాను న్యాయవాది అంటూ అడ్డుకోవడానికి యత్నించాడు. పురపాలక అధికారులను బ్లాక్ మెయిల్ చేయడానికి ప్రయత్నించాడు. అయితే పురపాలక అధికారులు అతని హెచ్చరికలను లెక్క చేయకుండా కాలువపై ఉన్న ఆక్రమణలు తొలగించారు. దీంతో పలువురు పట్టణ వాసులు పురపాలక అధికారులు, సిబ్బందిని అభినందిస్తున్నారు.

18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : స్పెషల్ సమ్మర్ రివిజన్ లో భాగంగా సూళ్లూరుపేట నియోజక వర్గమునకు సంబంధించి సూళ్లూరుపేట పట్టణం లో గోకులకృష్ణా ఇంజనీరింగ్ కళాశాల నందు రెవెన్యూ డివిజినల్ అధికారి కిరణ్మయి, ఎమ్మార్వో నరసింహారావు, సూ ళ్లూరపేట వారి అధ్యక్షతన 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకొనవాలని, కళాశాల లోని విధ్యార్ధి విద్యార్థులకు స్వీప్ కార్యక్రమములో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించడమైనది మరియు శనివారం, ఆదివారం సూళ్లూరుపేట నియోజక వర్గము లోని అన్నీ పోలింగ్ కేంద్రమములలో బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంటారని, 18 సంవత్సర ములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లు గా నమోదు చేసుకొనవలెనని కోరారు. ఈ కార్యక్ర మంలో గోకుల కృష్ణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్, లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్త్రీల ఆరోగ్యమే కుటుంబ భద్రత

విశాలాంధ్ర - గంగవరం : సమాజంలో స్త్రీల భద్రతే కుటుంబానికి శ్రేయస్కారమని మదర్ థెరిసా విద్యాసంస్థల కరెస్పాండెంట్ రవీంద్ర బాబు అన్నారు.శనివారం మదర్ థెరిసా ఎం సీ ఏ కళాశాలలో స్త్రీల ఆరోగ్యం అనే అంశం పై జాతీయ సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా కుప్పంకు చెందిన శ్రీకాంత్ విద్యార్థినిలకు అవ గాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీల ఆరోగ్యం బాగా ఉన్నపుడే సమాజ అభివృద్ధి కూడా అభివృద్ధి చెందడం జరుగుతు ంద న్నారు. కార్యక్ర మంలో కళాశాల అడ్వైసర్ రాజేంద్ర రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

కట్టుబట్టలతో రోడ్డున పడ్డ కుటుంబం

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని తిపలపూడి గ్రామానికి దళితవాడకు చెందిన బల్లి ప్రసాద్ కి చెందిన పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరి దగ్ధమైన సంఘటన శనివారం చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ప్రసాద్ తన భార్యతో కలిసి కూలి పనులకు వెళ్లారని ఐతే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన 11 గంటల సమయంలో గుడిసెలో మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు ఎంత ఆదుపు చేయాలని చూసిన మంటలు అదుపు కాకపోవడంతో గుడిసే మొత్తం బూడిదపాలై ఇంట్లో ఉన్న సామాన్లు,బీరువా,టీవీ,బట్టలు మొత్తం కాలి దగ్ధమైపోయాయని ఇంకా ఇంట్లో ఏమున్నాయి అన్న విషయం ప్రసాద్ వస్తే గాని తెలియదని ఏది ఏమైనప్పటికీ కట్టుబట్టలతో రోడ్డున పడ్డ ప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

యంబియులో ఘనంగా మంచు విష్ణు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చంద్రగిరి: మోహన్ బాబు విశ్వవిద్యాలయ ప్రో.ఛాన్సలర్ మంచు విష్ణు జన్మదిన శుభ సందర్భంగా విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కేకులు కట్ చేసి చాక్లెట్స్ పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొ. ఆచార్య నాగరాజు రామరావ్, వైస్ ఛాన్సలర్ ఆచార్య కరుణాకరన్, రిజిస్ట్రార్ డా. కె. సారధి, ఫైనాన్స్ ఆఫీసర్ బి. రవిశేఖర్ మరియు డీన్లు, డిప్యూటీ రిజిస్ట్రార్లు ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు బోధనేతర సిబ్బంది పాల్గొని తమ ప్రో. ఛాన్సలర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ అధ్యాపకులు మాట్లాడుతూ మంచు విష్ణు ఇక్కడ చదువుకున్నారని అన్ని కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవాడని ఏదైనా విషయాన్ని కూలంకషంగా గ్రహించే వాడని అందుకే వ్యాపారవేత్తగా, విద్యా వేత్తగా రాణిస్తున్నాడని తెలియజేశారు. విద్యార్థులందరూ అతనిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

సాయి విద్యానికేతన్‌లో మాక్ పోలింగ్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దయాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు మాత్రమే కాకుండా అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించేందుకు ఓవరాల్ డెవలప్మెంట్ ఆఫ్ స్టూడెంట్ లో భాగంగా మా పాఠశాల యొక్క ఎస్.పి.ఎల్ , ఏ.ఎస్.పి.ఎల్ ఎన్నికలను నిర్వహించి ఎన్నుకోవడం జరిగింది. విద్యార్థులకు చదువు మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతను పెంపొందించి భారతదేశంలో ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయి ప్రజాప్రతినిధులను ఏ విధంగా ఎన్నుకుంటారు. అనే విషయం పట్ల అవగాహన కల్పించేందుకు ఈ యొక్క ఎన్నికలు నిర్వహించామన్నారు. పాఠశాల నందు గల పదవ తరగతి , తొమ్మిదవ తరగతి విద్యార్థులు పోటీలో పాల్గొ న్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు అందరూ ఓటింగ్ లో పాల్గొని తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. భారతదేశ ప్రజాస్వామ్యంలో దేశంలో ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు.ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించుటకు సహకరిస్తున్నటువంటి పాఠశాల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు యాజమాన్యానికి విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా సామాజిక అవగాహన కలిగి ఉండడం చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున, బాలకృష్ణ, సాహితీ, భానుప్రియ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్రలో విజయంపై

బిజెపి సంబరాలు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు మహారాష్ట్రలో బిజెపి పార్టీ గెలుపుపై కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకుని సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్.పి.అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఈ విజయం సాధించిన మహారాష్ట్ర కార్యకర్తలు, నాయకులు మరియు ప్రజల ందరికీ అభినందనలు తెలుపుతున్నామన్నారు కాంగ్రెస్ విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా మహారాష్ట్ర ప్రజలు స్పష్టమైన సందేశం పంపారు. "ఏక్ హైా తో సేఫ్ హైా" అనే మోడీ జి నినాదం యొక్క ప్రాముఖ్యతను వారు గుర్తించారు మరియు రాహుల్ గాంధీ అక్కడ అతను రాజ్యాంగాన్ని తన చేతిలో పట్టుకుని, వర్గాల విభజన గురించి మాట్లాడుతు న్నాడు జనాభా లెక్కల వేషం వేస్తున్నారు ఈ ఫలితం అలయన్స్ ఆలోచనా విధానం యొక్క తిరస్కరణను ప్రతిబింబిస్తుంది మరియు మోడీ జీ ద్వారా వ్యక్తీకరించబడిన బిజెపి దార్శనికత ప్రజలతో ప్రతిధ్వనిస్తుందని ఇది చూపిస్తుంది. కలిసికట్టుగా మహారాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నాం అన్నారు ఈ కార్యక్ర మంలో జిల్లా, ఎస్ సి మోర్చా అధ్యక్షులు బి.నరసింహులు, పట్టణ అధ్యక్షులు పెద్ద మఠం బాబు, అమరేంద్ర పాల్గొన్నారు.

స్విమ్స్‌లో అంతర్జాతీయ ఎ.ఎం.ఆర్ అవగాహన వారోత్సవాలు

విశాలాంధ్ర- తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్), ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో 21,23 తేదిలలో మూడు రోజుల పాటు శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీ 2 నందు "అంతర్జాతీయ ఎ.ఎం.ఆర్ అవగాహన వారోత్సవాలు" నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియచేశారు.ఫార్మాకాలజి విభాగాధిపతి డా. కె.ఉమామహేశ్వరరావు,ఎఎంయస్పి కో ఆర్డినేటర్ డా.జయ ంప్రద , మైక్రోబయాలజి విభాగాధిపతి డా. వెంకటర మణ, ఫార్మాకాలజి విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.జి. రవీంద్రకుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ. ప్రపంచ ఎ.ఎం.ఆర్ అవగాహన వారోత్సవాలలో భాగంగా స్విమ్స్ నందు నవంబర్ 21,22,23వ తేదిలలో నిర్వహించామని, ఎ.ఎం.ఆర్ యాంటీ మైక్రోబయాల్ రెసిస్టెన్స్ అనేది ప్రపంచ ప్రజారోగ్యానికి పెరుగు తున్న తీవ్రమైన ముప్పు అని పేర్కొన్నారు. ఇది మానవ మరియు జంతువుల ఆరోగ్యం ఆహార ఉత్పత్తి మరియు పర్యవరణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని, డ్రగ్ రెసిస్టెన్స్ ఫాథోజెన్స్ ప్రతి ఒక్కరికి, ప్రతి చోటా ముప్పు కలిగిస్తాయని తెలిపారు. డ్రగ్ రెసిస్టెంట్ ఇన్ఫెక్షన్ల అవిర్భావం మరియు వ్యాప్తిని తగ్గించడానికి అవగాహన కార్యాక్రమాలను ప్రతి యేటా ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ 18-24 వరకు జరుపుకుంటామని తెలియ జేశారు. ఈ సంవత్సరం (ఎడ్యుకేట్, అడ్వకేట్, యాక్ట్ నౌ) అనే థీమ్తో ముందుకెళ్లాలని సూచించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ మాట్లాడు తూ..ఫార్మాకాలజి మరియు మైక్రోబయాలజి వారు స్విమ్స్ నందు అంతర్జాతీయ ఎ.ఎం.ఆర్ అవగాహన వారోత్సవాలు నిర్వ హించడం సంతోషమని, ఈ వారోత్సవాల్లో విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని, ఈ సంవత్సరం థీమ్ పై వ్యాస రచన, పోస్టర్ ప్రజంటేషన్స్ నిర్వహించి, వ్యాస రచనలో మొదటి బహుమతి కె. హరిణి ఫార్మా డి ఇంటర్న్, సెవెన్ హిల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి, రెండవ బహుమతి నమృత ఎం.బి.బి.ఎస్ ఇంటర్న్ ఎస్వీఎంసి డబ్ల్యూ హాస్పిటల్, మూడవ బహుమతి శ్రీ విద్య ఫార్మా డి ఇంటర్న్ సెవెన్ హిల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి, విద్యార్థులు మరియు పోస్టర్ ప్రజంటేషన్లో కె.హరిణి గ్రూపు మొదటి బహుమతి, దితెష్ గ్రూపు రెండవ బహుమతి లలిని, యగ్న . దీక్షిత గ్రూపులు మూడవ బహుమతిగా గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికేట్లు మరియు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఫార్మాకాలజీ వైద్యులు డా.ఎ.సాయికిరణ్, డా.పి.అనూహ్య, వైద్య విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో ఆదివారం జైన్ సంఘం, తిరుపతి ఎస్ వి అరవింద ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు జైన్ సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు రాములవారి గుడి వీధిలోనిజైన్ సంఘ ప్రార్థన మందిరంలో ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తిరుపతి ఎస్వీ అరవింద్ ఐ ఆస్పత్రి డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారికి తిరుపతిలో ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు వివరించారు. వారికి భోజన వసతి సదుపాలను కూడా ఉచితంగా కల్పించినట్లు తెలిపారు.

మహారాష్ట్ర విజయంపై బీజేపీ సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయం సాధించడంపై శ్రీకాళహస్తిలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో ఈ సంబరాలు జరిపారు. టపాకాయలు కాల్చుతూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర సభ్యులు కుప్ప ప్రసాద్, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, కూనాటి నాగరాజు, వేదం కృష్ణయ్య, సీనియర్ నాయకులు అబ్బూరి పుల్లయ్య నాయుడు, కోలా గోవర్ధన్, జీవీ అమర్నాథ్, కన్నా వెంకటేశ్వర్లు, ధర్మయ్య, చొక్కాని రవిచంద్ర, సజ్జల హరీష్, తానికొండ్ల భరత్ నాయుడు, ఆర్. హరీష్ రెడ్డి, సూర బిందు కుమార్, టి. చెంగల్రాయరెడ్డి, షేక్ సాధిక్ భాషా, రాజనాల, ధనుష్, నాని, గిరిధర్ సాయి, చైతన్య, పేట సుబ్రమణ్యం, హరీష్, తులసి, పోలూరు మధు రెడ్డి, సిద్ధూ, ప్రదీప్, డిల్లీ, శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ రామ పట్టాభిషేకం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట మండలంలోని మంగళంపాడు గ్రామంలో వెలసి ఉన్న రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం శ్రీ రామ పట్టాభిషేకంను అంగరంగ వైభవంగా జరిపించారు. వేద పండితుల పర్యవేక్షణలో ఆలయం వద్ద నుండి స్వామి వారి గ్రామోత్సవంను ఘనంగా జరిపించి, అనంతరం శ్రీరాముని ప్రత్యేక వేదిక పైన కొలువుతీర్చి సీతా రామ లక్ష్మణ హనుమంతులకు హారతులిచ్చారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీరామునికి పుష్పాంజలి పూజలు చేశారు. భక్తుల చేతులు మీదుగా స్వామి వారి పాదాల చెంత పూలు సమర్పించారు. అనంతరం శ్రీరాముని పట్టాభిషేకం కన్నుల పండువగా జరిపించారు. ఈ పట్టాభిషేకంను కన్నులారా వీక్షించిన భక్తులు పునీతులయ్యారు. భక్తులు పారాయణం పఠనం చేసి, భక్తిగీతాలు ఆలపించి శ్రీరామ పట్టాభిషేకం వేడుక జరిపించారు.

29వ తేదీ వరకు ఆధార్ కేంద్రం

విశాలాంధ్ర-ఓజిలి: మండలంలోని కర్ర బల్లువోలు మరియు ఓజిలి సచివాలయాల నందు ఈనెల 29వ తేదీ వరకు ఆధార్ కేంద్రాలను కొనసాగించడం జరుగుతుందని ఓజిలి అభివృద్ధి అధికారి విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

26న కలెక్టరేట్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తిరుపతి: రైతు సంఘాల సమన్వయ సమితి (ఏపీఎస్‌కెఎమ్) కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రంలో ప్రజా సంఘాలన్నింటినీ కలుపుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం 26వ తేదీన 26 జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద మహా ధర్నాకు పిలుపునిచ్చాయి ఈ సందర్భంగా గ్రామ గ్రామాన కరపత్రాలు పంపిణీ కార్యక్రమానికి ప్రజా సంఘాలు శ్రీకారం చుట్టాయి. ఏఐటియుసి, సిపిఐ ప్రజాసంఘాల ముఖ్య నాయకుల రేణిగుంటలో కరపత్రాల విడుదల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి జిల్లా కార్యదర్శి కేతారి రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామ గ్రామంలో ఇంటింటికి కరపత్రం చేరాలని చిన్నపాటి సమావేశాలు నిర్వహించి ఈ కార్యక్రమం ఎందుకు చేస్తున్నామో రైతాంగానికి ప్రజలకు మరీ ముఖ్యంగా మహిళలకు వివరించే కార్యక్రమం చేపట్టాలని వారు తీర్మానించడం జరిగింది. రేణిగుంట పంచాయతీలో ఇంటింటికి కరపత్రాలు పంచడం జరిగింది అలాగే పట్టణ ప్రాంతాలలో ఆటో స్టాండ్ల వద్ద హమాలి సెంటర్ల వద్ద వాకింగ్ సెంటర్లలో వీధి వర్తక వ్యాపారం చేసుకుంటున్న కూడలి వద్ద భవన నిర్మాణ కార్మికులు ఉండే ప్రదేశాలలో విస్తృతంగా కరపత్రాల పంపిణీకి ప్రణాళిక రూపొందించడం జరిగింది. జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేయడం కోసం.. సాగు చేయడానికి కావలసిన రుణ సదుపాయం కోసం.. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కోసం ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం.. మహిళా మణులకు డ్వాక్రా రుణాలు బ్యాంకు నుండి విరివిగా ఇవ్వడం కోసం తల్లికి దీవెన అమ్మకు వందనం మహిళలకు ఆసరా పథకాల పేర్లు ఏవైనా మహిళల చేతికి డబ్బులు అందడమే ప్రధాన ఉద్దేశంతో ఈ యొక్క ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా తీసుకెళ్లడానికి ప్రణాళిక రూపొందించడం జరిగిందని వారు అన్నారు అందుకోసం 26వ తేదీన తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం యువత విద్యార్థి మహిళ మేధావి వర్గం కళాకారులు అందరూ పెద్ద ఎత్తున కదలి రావాలని కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాతో రాష్ట్ర ప్రభుత్వం దిమ్మ తిరిగే సమాధానం చెప్పాలని ప్రజల్లో.. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి వైఎస్ మణి, మోహన్ రెడ్డి, మురళి, జై మనీ, చంద్రకళ, సుబ్బరాయుడు, రమణ, తిరుపాలు, గోవిందమ్మ, గంగమ్మ, తల్లి రంగా రైతుల కార్మిక నాయకులు పాల్గొన్నారు.

జనసేన బహిరంగ ర్యాలీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని చదల్లా గ్రామ నివాసి ఎన్‌వీఆర్ ట్రస్ట్ అధినేత చౌడేశ్వరి దేవి అమ్మ ఆలయ చైర్మన్ ఎన్.వేణుగోపాల్ రెడ్డి ఇటీవలే పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనా పార్టీలో చేరడం జరిగింది. అందులో భాగంగా ప్రజలతో మమేకం కావడం కోసం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన ఈనెల 25న భారీ బహిరంగ ర్యాలీ పట్టణంలోని బాలాజీ థియేటర్ దగ్గర ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1గంటకు ఎన్టీఆర్ సర్కిల్ చేరుకొని బహిరంగ సభ నిర్వహించి ప్రజలు ఉద్దేశించి మాట్లాడడం జరుగుతుందని పార్టీ నాయకులు నిర్వహించిన మీడియ సమావేశంలో వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు ఎన్డీఏ కూటమి నేతలంతా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ ర్యాలీకి వచ్చే ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా జనసేనా పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్, తిరుపతి జనసేన ఇన్చార్జి కిరణ్ రాయల్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ శివ దత్ ఏపీబీసీ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ హాజరు కావడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో జనసేనా నాయకులు చిన్నారాయల్, పగడాల రమణ, శివ కుమార్ రెడ్డి, విరుపాక్షి నరేంద్రరెడ్డి, నరేష్, చైతన్య, చిన్నా, జయపాల్ రెడ్డి, భాస్కర రెడ్డి, వెంకటరమణ రెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అభయానుగ్రహ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నెలవల కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట స్వర్ణముఖి నదీతీరాన నిర్మించి ఉన్న శ్రీఅభయానుగ్రహ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్, తిరుపతి మాజీ పార్లమెంటు సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం తన కుటుంబసభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల అస్వస్థతకు గురైన నెలవల సుబ్రహ్మణ్యం శస్త్రచికిత్స చేయించుకుని పూర్తి ఆరోగ్యంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీతో కలిసి ఆయన పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆలయ ఆవరణలో కాసేపు సేదదీరారు. ఆయన వెంట నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, టీడీపీ నాయకులు, నెలవల కుటుంబ సభ్యులు రాజేష్, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగం అభివృద్ధే సీఎం అజెండా: శాప్ చైర్మన్ రవినాయుడు

విశాలాంధ్ర-రేణిగుంట: ఏపీ క్రీడారంగం అభివృద్ధే సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రధాన అజెండా అని ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ఆయన ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. రేణిగుంటలోని జెడ్పీ హైస్కూల్‌లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్-19 జూడో ఛాంపియన్‌షిప్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. తొలుత స్థానిక నాయకులు, విద్యాశాఖాధికారులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అంతర్జాతీయస్థాయిలో మన క్రీడాకారులు రాణించాలనేది సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ల సంకల్పమన్నారు. ప్రభుత్వాలు మారినా క్రీడాప్రోత్సాహకాలు మారకూడదని, దానివల్ల క్రీడాకారులు వెనకబడిపోతారని దిశానిర్దేశం చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. గత వైసీపీ ప్రభుత్వం క్రీడారంగంలో చేసిన ఘోర తప్పిదాలను సరిచేసుకుంటూ ఏపీ క్రీడారంగాన్ని అభివృద్ధి చేసేందుకు శాప్ కృషి చేస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.12.70 కోట్ల క్రీడాప్రోత్సాహకాలను విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని విష్ణువర్ధిని, మొదలుగు అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మిన్నల్ రవికి ఘన సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వన్నెకుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మిన్నల్ రవిని శనివారం శ్రీకాళహస్తి క్రైస్తవ ఐక్య ప్రభోధకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రైస్తవ ఐక్య ప్రభోధకులు మాట్లాడుతూ... సమాజంలో సేవ చేయాలనే తపన ఉన్న మిన్నల్ రవికి రాష్ట్ర స్థాయి పదవి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పేట బాలాజీ రెడ్డి, దొరైరాజ్ రెడ్డి, ఎమ్మెస్ రెడ్డి, మునిరాజు యాదవ్, యాదగిరి, గోపాల్, పాస్టర్లు సుందర్ రాజ్, గుడార్ మధు, కొండయ్య సామ్ పాల్, రవి డానియల్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయండి

విశాలాంధ్ర-కార్వేటినగరం: పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయలని ఎంపీడీవో చంద్రమౌళి పిలుపునిచ్చారు. శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ చంద్రమౌళి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో టీచర్స్ చిన్నారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారి పురోభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వం ద్వారా అందించే ప్రతి సదుపాయాలు చిన్నరులకు కచ్చితంగా అందించాలన్నారు. అనంతరం ఎంఈఓ విజయ్ కుమార్, మనోజ్ కుమార్లు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం అన్నాది ప్రతి చిన్నారికి భవిష్యత్తుకు పునాది వేసే తొలి అడుగన్నారు. ప్రతి చిన్నారి స్థాయి పట్ల అవగాహనతో వివిధ రకాల ఆట వస్తువులతో, కథలతో తెలుగు ఆంగ్ల పదాలను పరిచయం చేయాలన్నారు. విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. సిఐ హనుమంతప్ప మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు పట్ల పిల్లలకు గ్రామ ప్రజలకు జరుగుతున్న అగత్యాలను ఎలా ఎదుర్కోవాలని వివరించారు. ఐసిడిఎస్ సిడిపిఓ పద్మ సునంద మాట్లాడుతూ పిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసర్స్ పర్సన్లుగా చెంగల్ రాజు, రాబార్టు, నరేష్, హెచ్ఎం కోటేశ్వరరావు, సూపర్వైజర్లు ఇందిర, శ్యామిని, సిఆర్పిలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఎంతో కాలంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న దుకాణాలను రెవిన్యూ అధికారులు రోడ్డు ఆక్రమణలను తొలగించారు. మండలంలో శనివారం తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎస్సై విశ్వనాథ నాయుడు, రోడ్డు భవనాల శాఖ డిఈ, మండల విద్యాశాఖ అధికారి కే.రవీంద్రనాథ్, సీఐ తిమ్మయ్య, ఎంపీడీవో త్రివిక్రమ్ రావు, బందోబస్తుల మధ్య పల్లమాల పంచాయితీ పరిధిలో ఉన్న పచ్చలమ్మ కాలనీలోని శ్రీకాళహస్తి రహదారి పక్కన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని దుకాణాలను చేసుకున్న వాటిని జెసిబి యంత్రంతో తొలగించారు. ఇది చినికి చినికి గాలి వానగా మారి వివాదం తీవ్ర స్థాయికి చేరేటట్లుగా ఉన్నది.

యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ లైన్ల మరమ్మతులు

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట పట్టణపరిధిలో శనివారం నాయుడుపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు ఆదేశాలతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్ రెడ్డి పర్యవేక్షణలో మెగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కార్యక్రమం నిర్వహించారు. నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలో గల నాయుడుపేట టౌన్, నాయుడుపేట రూరల్, పెళ్లకూరు, ఓజిలి మండల సెక్షన్ల నుంచి 100మంది పైగా విద్యుత్ కార్మికులతో ఈ మరమత్తుల కార్యక్రమం నిర్వహించారు. నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలోని నాయుడుపేట టౌన్ సెక్షన్ నందు విద్యుత్ అంతరాయాలు తగ్గించుట లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వరప్రసాద్ రెడ్డి తెలిపారు. విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్లు తొలగించడం తోపాటు, కిందకి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయడం జరిగింది. 50కి పైగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు మరమ్మతులు చేసినట్టు నాయుడుపేట టౌన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివశంకర్ తెలియజేశారు. విద్యుత్ అంతరాయానికి సహకరించిన పట్టణ ప్రజలకు విద్యుత్ శాఖ అధికారులు ధన్యవాదాలు తెలియజేశారు.

స్విమ్స్ క్లినికల్ వైరాలజి విభాగం ఆధ్వర్యంలో బ్రూసెల్లోసిస్‌పై శిక్షణ

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) క్లినికల్ వైరాలజీ విభాగం ఆధ్వర్యంలో సీ ఫార్ బిల్డింగ్ 1వ అంతస్తులో 3వ వార్షికోత్సవ బ్రూసెల్లోసిస్ పై శిక్షణ సెరోలాజికల్ మరియు మాలిక్యులర్ డియాగ్నోసిస్ పై రెండు రోజుల పాటు శిక్షణ నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేస్తు న్నారు. ఈ కార్యక్రమానికి క్లినికల్ వైరాలజి నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డా.ఉషాకళావత్ మాట్లాడుతూ. నేషనల్ వన్ హెల్త్ ప్రోగ్రామ్ ఫర్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ జూనోసెస్ ద్వారా నిర్వహిస్తున్నామని ముఖ్యంగా బ్రూసెల్లోసిస్ అనేది ఒక రకమైన జూనోటిక్ ఇది జంతువుల నుండి మానవులకు సంక్రమిస్తుంది. ఈ వ్యాధి సోకిన జంతువుల పచ్చిపాలు, మాంసం ద్వారా ఇది ఎక్కువగా వ్యాపిస్తుందని, అదే విధంగా గాలి ద్వారా కూడ సోకుతుందని తెలిపారు. దీని లక్షణాలు ప్రధానంగా చలి. ఒళ్ళు నొప్పులు, ఆకలి లేకపోవడం, కీళ్ళ నొప్పులు, గర్భస్రావం వంటి లక్షణాలుంటాయని, దీనికి ప్రధాన కారణాలు బ్రూసిల్లా పచ్చి మాంసం మరియు శుద్ధి చేయని పాలల్లో ఎక్కువగా కనిపిస్తాయని దీనిని రక్త. మూత్ర పరీక్షల ద్వారా కనుగొని చికిత్స చేసుకోవచ్చునని తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీల నుండి పాల్గొన్న ల్యాబ్ టెక్నీషియన్ లకు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్. వి. కుమార్ ద్వారా సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో క్లినికల్ వైరాలజీ అసోసియేట్ ప్రొ. డా. అంజు వర్మ, అసిస్టెంట్ ప్రొ. డా. ఎస్. రామకృష్ణ కన్సల్టెంట్ డా.మాధవి, డా. భూపతి రాజు, డా.యశ్వంత్, డా.గాయత్రి మరియు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు ఏపీ ఎన్జీజీఓ సంఘం మరియు పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కంటి వైద్య విభాగంలో దేశంలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్న ప్రతిష్ఠాత్మకమైన డా. అగర్వాల్ కంటి క్లినిక్ వారి సహకారంతో పలమనేరు ఎన్జీఓ హోం నందు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించ నున్నట్లు ఎన్జీఓ సంఘం అధ్యక్షులు ఆనంద బాబు, పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్లై, కార్యదర్శులు జయమ్మ, నరసింహులు స్థానిక ఎన్జీఓ హోం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొన్నారు. నియోజక వర్గంలోని ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో పాటుగా మరియు పిపిఎస్ సభ్యులు, పట్టణ ప్రజలు కూడా వైద్య శిబిరం నందు పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎన్‌సిసి ద్వారా దేశసేవకు అవకాశం

విశాలాంధ్ర-పాకాల: ఎన్‌సిసి ద్వారా దేశానికి సేవ చేసే అవకాశం సులభంగా పొందవచ్చునని పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మొహిద్దీన్ భాష తెలిపారు. శనివారం స్థానిక పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మొహిద్దిన్ భాష అధ్యక్షతన 76వ ఎన్‌సిసి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసి వలన విద్యార్థులలో క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్ట్‌నెంట్ డాక్టర్ ఈశ్వర్ బాబు ఎన్‌సిసి ద్వారా నేషనల్ డిఫెన్స్ అకాడమీలో గల ఉపాధి అవకాశాలను వివరించారు. వివిధ క్యాంపుల్లో పాల్గొన్న ఎన్‌సిసి క్యాడెట్లకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రమేష్ కుమార్ అధ్యాపకులు మోహన్ బెహారా, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిజెపి విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-రేణిగుంట: కె.ఎల్.ఎమ్ హాస్పిటల్ కూడలిలో బిజెపి నాయకులు శనివారం సాయంత్రం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. బిజెపి రేణిగుంట మండల అధ్యక్షురాలు జి పాలెం తేజోవతి ఆధ్వర్యంలో బీజేపీ జిందాబాద్, నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా జిందాబాద్ అంటూ వారి నాయకత్వం వర్ధిల్లాలని ప్లే కార్డులు, పార్టీ జెండాలు ఊపుతూ, టపాకాయలు కాల్చుతూ, స్వీట్లను ఒకరినొకరికి తినిపించుకుని వైభవంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తేజోవతి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ఆదరిస్తున్న దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. సోనియా సేనకు మహారాష్ట్ర తీర్పు చెంపపెట్టు అని అన్నారు. మహారాష్ట్ర ప్రజల తీర్పు అభివృద్ధిని కోరుకునే విధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, యతేంద్రారెడ్డి, రాజశేఖర్, కృష్ణారెడ్డి, జనసేన నాయకులు ముని శంకర్, మణికంఠ, వరప్రసాద్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ టెక్నాలజీలో ఫ్లైట్ పెట్రోలింగ్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: దేశ వ్యాప్తంగా ప్రజా భద్రత, ట్రాఫిక్ నిర్వహణలో విప్లవాత్మక మార్పులు కోసం ఐడియాఫోర్జ్ చే ఫ్లైట్ పెట్రోల్ డ్రోన్ అందుబాటులోకి తేనున్నట్లు డెహ్రాడూన్ ఎస్ఎస్ పి అజయ్ సింగ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీలో అంతర్జాతీయంగా అగ్రగామిగా వెలుగొందుతున్న ఐడియాఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్ దాని విప్లవాత్మక ఫ్లైట్ పెట్రోల్ డ్రోన్‌ను ఒక సేవా పరిష్కారంగా ప్రజా భద్రత, చట్ట అమలులో విప్లవాత్మక మార్పులు చేస్తోందన్నారు. సంక్లిష్టమైన పట్టణ సవాళ్లను పరిష్కరించడానికి అధునాతన సాంకేతికతతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన ఫ్లైట్ పెట్రోల్, రాష్ట్ర పోలీసు బలగాలకు కార్యాచరణ సామర్థ్యాన్ని, ప్రజా భద్రతా ఫలితాలను మెరుగుపరుస్తుందన్నారు. ఉత్తరాఖండ్, రాజస్థాన్, ఒడిశా మరియు పశ్చిమ బెంగాల్‌లో విజయవంతంగా అమలు చేయబడిన ఫ్లైట్ పెట్రోల్ ఇప్పటికే, పట్టణ భద్రతను మెరుగుపరచడంలో దాని ప్రభావాన్ని నిరూపించింది. నిజ-సమయ పర్యవేక్షణ, ఏఐ -ఆధారిత విశ్లేషణలు, స్వయంచాలక నిఘాను అందించడం ద్వారా, ఆధునిక-రోజువారీ సవాళ్లను పరిష్కరించే, చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలకు ఇది ఒక అనివార్య సాధనంగా నిలుస్తుందన్నారు. ఫ్లైట్ పెట్రోల్‌ను వేరుగా ఉంచే అంశమేమిటంటే, దాని ప్రత్యేకమైన డాస్ మోడల్, ఇది డ్రోన్‌లను పూర్తిగా కొనుగోలు చేయవలసిన అవసరాన్ని పోలీసు విభాగాలకు తొలగిస్తుంది. బదులుగా, వారు డ్రోన్ సామర్థ్యాలను ఒక సేవగా యాక్సెస్ పొందగలరు, అధునాతన వైమానిక పరిష్కారాల వేగవంతమైన విస్తరణను ప్రారంభించేటప్పుడు ఖర్చు-సమర్థత, నిర్ధారిస్తుందన్నారు. విశాఖపట్నం, విజయవాడ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలకు నిలయంగా ఉన్న ఆంధ్రప్రదేశ్, పెరుగుతున్న పట్టణీకరణ కారణంగా, అధిక వాహనాల సాంద్రత, పెరుగుతున్న రహదారి రద్దీ కారణంగా ట్రాఫిక్ రద్దీని నిర్వహించడంలో, ప్రజల భద్రతను నిర్ధారించడంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇలాంటి తరుణంలో ఐడియా ఫోర్జ్ యొక్క ఫ్లైట్ పెట్రోల్ సొల్యూషన్ ఎంత ఉపయోగపడుతుం దన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

త్రాగునీరు కలుషితం - పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: అసలే వర్షాకాలం రోగాలు బారిన పడకుండా ఉండాలి గ్రామాల్లో పారిశుధ్యం లోపించకూడదని అధికారులు సమావేశాల్లో ఊకదపుడు గా ప్రసంగిస్తుంటారు. మాటలకి చేతలకు పొంతన లేదు మండలంలోని వి.ఎస్ పురం పంచాయితీ లో శనివారం అరిగిల కండ్రిగ గ్రామంలో ఎస్టీ కాలనీలో త్రాగునీరు పైపు లీకేజ్ తో నీరు కలుషితం అవుతున్నది. (ఎరుకుల) ఎస్టి కాలనీలో పంచాయితీ నిధులతో కాలనీకి త్రాగునీరు పైపులు ఏర్పాటు చేశారు, ఆ పైపులైను పంట పొలాలలో నుంచి వచ్చే కాలువలో నీటి కొళాయి ఏర్పాటు చేయడంతో అందులోనుండే త్రాగునీరు కాలనీవాసులు పట్టుకుంటున్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి వచ్చే పైప్ లైన్ కాలం చెల్లిన పైపుకావడంతో మురుగునీటి కాలువల్లో పైపులైన్లు ఉండటం కలుషితమైన నీరుని కాలనీవాసులు వాడుతున్నారు. చాలా ప్రాంతాల్లో కొళాయిల ద్వారా కలుషిత నీరు వస్తోందని ప్రజలు వాపోతున్నారు. మురుగునీటి కాలువల్లో తాగునీటి పైపులైన్లు ఉన్నాయి. లీకేజీల కారణంగా నీరు కలుషితమౌతోంది. మురుగునీటిలో పైపులైన్లు ఉండటంతో లీకేజీలు కనిపించడం లేదు. దీంతో ప్రజలు వాటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. కొన్నిచోట్ల ప్రధాన పైపులైన్లు పగిలిపోయి నీరు వృథా పోతున్నాయి. నిజాయితీ అధికారులు పట్టించుకోకపోవడం వలన ఎస్సీ కాలనీ అవునందితివాడలో కలుషితనీరే వారికి త్రాగునీరుగా వాడుకుంటున్నారు.

పేటలో దొంగతనాలు.. హడాలిపోతున్న స్థానికులు

విశాలాంధ్ర-నాయుడుపేట రూరల్: గత కొద్దిరోజులుగా పట్టణం లో జరుగుతున్న దొంగతనాల కారణంగా ప్రజలు హడలి పోతూ భయంభ్రాంతులకు గురవుతున్నారని స్థానికులు అనుకొంటు న్నారు. శనివారం పట్టణంలోని రాజగోపాలపురంలోని గిండివారి వీధి నివాసం ఉంటున్న గిండి సావిత్రమ్మ తన వాకిలీ ముందు ముగ్గులు వేసుకుంటున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఆమె మేడలో ఉన్న సరుడును లాగుకొని ఆమెను క్రింద పడవేసి వెళ్ళిపోయాడు. బాధితురాలు క్రిందపడి కేకలు వేయగా చుట్టు ప్రక్కల వారు వచ్చేసరికి నిందితుడు పారిపోయారని దారపో యిన సొమ్ము 3 సవర్లు ఉంటుందని భాధితురాలు తెలిపారు. జరిగిన విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానమన్నారు. పై విషయమై స్థానిక నిలయాధికారి బాబీని వివరణ కోరగా మొన్న జరిగిన ఎటిఎం దొంగతనం, నేడు జరిగిన సరుడు దొంగతనాలపై కేసులు నమోదు చేశామని త్వరలోనే దొంగలను పట్టుకొని భాధితులకు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు.

ఎరుపు రంగు అంటే ప్రమాదం కాదు, ప్రమాద చిహ్నం మాత్రమే...

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఎరుపు రంగు ప్రథమ రంగుల్లో నూ ఒకటిగా ఉంటుంది.. పురాతన కాలంలో ఎరుపు రంగు యొక్క విశిష్టతను పూర్వీకులు గుర్తించారు. వేటగాళ్లు, కళాకారులు ఎరుపు రంగునే ఉపయోగించి, గృహాలపై, పెద్ద బండ రాళ్ల పై బొమ్మలు గీస్తూ వారి ప్రతిభను ప్రదర్శించడం జరిగిందని, పిల్లలు ఈ రోజు పాఠశాలలో పేపర్ పైన చిన్న పిల్లల వేలిముద్రాలను ముద్రిస్తూ ఒక్కొక్క రంగుకున్న ప్రాముఖ్యతను తెలియజేశారని పాఠశాల చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలియజేసారు. ఆసియా ఖండంలోని మన పూర్వీకులు సాంస్కృతికంగా ఎరుపు రంగును అదృష్టానికి, ఆనందానికి ప్రతీకగాను, ప్రాశ్చాత్య నాగరికులు ప్రేమకు చిహ్నం గాను, ప్రమాదానికి సంకేతంగాను సూచించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.కె విమల తెలిపారు. అనానుకూల పరిస్థితులలో ప్రయాణించే వాహనాల ఎరుపు రంగు లైట్లును వేసుకొని ప్రయాణిస్తాయి. అదే విధంగా గగనతలంలో ప్రయాణించే విమానాలు, హెలికాప్టర్లు ఎరుపు రంగునే వాడడం ఆరోజుల నుండి ఈ రోజు వరకు కొనసాగుతోందని, దీనికి కారణం ఎరుపు రంగుకు వేవ్‌లెంగ్త్, విజిబిలిటీ చాలా ఎక్కువ అని పిల్లలకు తెలియజేస్తూ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాసులు చక్కగా వివరించారు. ఎరుపు అన్న ! పోలీస్ అన్నా! ప్రమాదమనే గ్రహిస్తారే కాని, మన నేస్తాలు అని తెలుసుకోలేదు. ఆ ప్రయత్నంలో భాగంగా మన కంటి రెటీనా రిఫ్లెక్షన్ ను తెలియజేస్తుందని, అలాగే ఎరుపు ఎప్పుడు ఉపయోగకరమో రంగుని పిల్లలకు తెలియజేశారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో శనివారం ఓ మహిళ మెడలో బంగారు గొలుసును అపహరించిన సంఘటన చోటు చేసుకుంది. రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు చెన్నూరు కాపు వీధిలో నివాసం ఉంటున్న సులోచనమ్మ అనే మహిళ పొరుగు ఇంటికి వెళ్ళి తిరిగి వస్తుంది. అదే సమయంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి సులోచన మ్మ మెడలో 3 సవర్ల బంగారు గొలుసును అపహరించుకొని పరిగెత్తు కొని పారి పోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

టిడిపి నాయకుడు దామోదరానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధి లోని ఆర్వేటిబి పేట ఏందిరా కాలనీకి చెందిన టిడిపి కుటుంబ సభ్యుడు వి.దామోదరను పరామర్శించి శనివారం అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు అన్నారెడ్డి రమేష్‌రెడ్డి ఆర్థిక సహాయం పండ్లు అందించి నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. దామోదరం కుటుంబానికి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు, ప్రజా సంఘాలు పిలుపు

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈనెల 26వ తేదీన జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటియుసి, సిఐటియు, ఏఐఎఫ్టియు సంఘాల నేతలు పిలుపునిచ్చారు. శనివారం కేంద్ర కార్మిక సంఘాలు ప్రజా సంఘాల సమావేశం ఎస్‌టియు కార్యాలయంలో దాసరి చంద్ర అధ్యక్షతన జరిగింది సమావేశంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి కాంజీవరం సురేంద్రన్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎన్ .సురేంద్రనాథ్ లు మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపైన అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, సామాన్య మధ్యతరగతి ప్రజలు బ్రతుకులు అతలాకుతలమవుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం సాధించుకున్న చట్టాలను హక్కులను కాలరాస్తున్నారని రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకుంటున్నారని పెరిగిన విద్యుత్ చార్జీలు నిత్యవసర ధరలు ధరలతో సామాను మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారని వాపోయారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర కార్మిక సంఘాలు ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు ప్రజా సంఘాలు ఐక్య పోరాటంలో భాగంగా నవంబర్ 26న చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, దళిత సంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేంద్ర ప్రభుత్వానికి కండ్లు తెరిపించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు గోపీనాథ్, మంజునాథ్ బాబు, రామమూర్తి, మణి, దాసరిచంద్ర, రమాదేవి, ఆరుముగం రెడ్డి, విజయ్ కుమార్, సిఐటియు నాయకులు గిరిధర గుప్తా, మురళి, కెవిపిఎస్ ఈశ్వర్, డిహెచ్‌పిఎస్ దామోదరం, రఘు, మహిళా సమైక్య విజయ గౌరి, కుమారి, జమీలాబి, కోమల, కవిత, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌తో చార్జీలు తగ్గించుకోండి

విశాలాంధ్ర-పుత్తూరు: ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద సోలార్ విద్యుత్తు తయారు చేసుకోవడం ద్వారా విద్యుత్ చార్జీలను తగ్గించుకోవచ్చని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర నాయుడు తెలిపారు. శనివారం స్థానిక విద్యుత్ శాఖ ఏడి కార్యాలయంలో ఉదయం విలేకరి సమాజంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి పై సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవడానికి మూడు కిలో వాట్స్‌కు రూ.75 వేల సబ్సిడీ పొందవచ్చని తెలిపారు. ఒక కిలో వాట్స్ కు రూ 30 వేల రెండు కిలో వాట్స్ కు మరో 30 వేల మూడో కిలో వాట్స్‌కు 15వేల వంతున మొత్తం 75 సబ్సిడీ పొందవచ్చని వివరించారు. 10 కిలో వాటా వరకు పెంచుకోవచ్చని తెలిపారు. దీనివల్ల విద్యుత్తు చార్జీలు భారం తగ్గుతుందన్నారు. ఒక కిలో వాట్స్ వినియోగ విద్యుత్ బిల్లు సుమారు 1000 రూపాయలు కాగా సోలార్ విద్యుత్తు ద్వారా కేవలం 338 మాత్రమే వర్తిస్తుందన్నారు. రెండు కిలో వాట్స్‌కి రూ 333 వస్తుందని మూడు కిలో వాట్స్ కైతే 293 మాత్రం వస్తుందని వివరించారు. వినియోగదారులకు తయారు చేసిన సోలార్ ఎనర్జీ మొత్తం నుండి విద్యుత్తు వాడకాన్ని తీసివేసి లెక్క కట్టడం జరుగుతుందన్నారు. సోలార్ విద్యుత్తు పొల్యూషన్ లేని విద్యుత్తు అని తెలిపారు. వేసవిలో తలెత్తే విద్యుత్తు సమస్యలను అధిగమించవచ్చన్నారు. వచ్చే ఏడాది వేసవిలో నిరంతరం విద్యుత్తు సరఫరాకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ ఆశీర్వాదం, ఏడీ శంకరయ్య, ఏఈలు రవికుమార్, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద మృతిని ఛేదించిన వాకాడు పోలీసులు

రౌడీ షీటర్ భార్యతో అక్రమ సంబంధమే హత్యకు కారణం

విశాలాంధ్ర-వాకాడు: మండల పరిధిలోని దుగరాజపట్నం, కొత్తూరు మధ్యన పంట పొలాల సమీపంలో తాటి తోపులో ఈ నెల 17వ తారీఖున ఒక వ్యక్తి మృతి చెంది ఉన్నాడని దుగరాజపట్నం వీఆర్వో వాకాడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతి చెందిన వ్యక్తిని పరిశీలించి అతని ఫోటోలను వాట్సప్ గ్రూపులలో వాకాడు సిఐ హుస్సేన్ బాషా మరియు వాకాడు ఎస్సై నాగబాబులు వాట్సప్ ద్వారా గ్రూపుల్లో సమాచారం ఇవ్వడంతో తన తండ్రి మృతి దేహాన్ని గుర్తించడంతో పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి. వారు తెలిపిన వివరాలు మేరకు గూడూరు శివాలయం ప్రాంతానికి చెందిన అనిత్ కుమార్ రెడ్డి రౌడీ షీటర్ శ్రీహరి భార్యతో అక్రమ సంబంధం కలిగి ఉండడంతో ఎలాగైనా తన భార్యతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న వ్యక్తిని అంతమందించాలని మనసులో ఆలోచించుకొని తన స్నేహితులైన బాసం నరేష్, పెర్నటి చందు, షేక్ కాలేషా, షేక్ జావిద్ లకు తెలియజేయడంతో వారు అందరూ కలిసి పథకం ప్రకారం అనిత్ కుమార్ రెడ్డిని వెంటపెట్టుకొని దుగరాజపట్నం, కొత్తూరు సమీపంలోని తాటిచెట్ల పొదల్లో మద్యం సేవించి అనిత్ కుమార్ రెడ్డిని హత్య చేసినట్లు విందితులు ఒప్పుకోవడంతో వారి మీద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరపరచగా వారికి రిమాడ్ విధించినట్లు సిఐ హుస్సేన్ భాషా తెలిపారు. ఆయన వెంట వాకాడు ఎస్సై నాగబాబు, కోట ఎస్సై పవన్, చిట్టమూరు ఎస్సై చిన్నబలరామయ్య కానిస్టేబుళ్లు ఉన్నారు.

బంగారు తిరుచ్చి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన వెంకన్న

విశాలాంధ్ర-చంద్రగిరి: శనివారము శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో లక్ష్మి భూదేవి సమేత స్వామి వారు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ పి. వరలక్ష్మి, టెంపుల్ ఏఈఓ యమ్.గోపీనాథ్, టెంపుల్ సూపరింటెండెంట్ వల్లం శెట్టి రమేష్ బాబు, ఆఫీస్ సూపరింటెం డెంట్ పి.ముని బాలకుమార్, టెంపుల్ ఇనస్పెక్టర్ కె. కిరణ్ కుమార్, అర్జితం ఇన్స్పెక్టర్ అనంబట్టు ధన శేఖర్ అర్చకులు దివి మురళి కృష్ణమాచార్యులు స్వామీ, గోపాల్ భట్టాచార్య సంతాన కృష్ణన్ అధ్యాపక, డాక్టర్. లక్ష్మి రాజేష్ స్వామీ పరిచారిక, నాళ్ళూరి విష్ణుమూర్తి స్వామీ పరిచారిక, టెంపుల్ జమేదార్ మంకు చిరంజీవి భక్తులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి..

మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-దొరవారిసత్రం: ప్రభుత్వ అధికారులు ప్రజల కోసం పనిచేయండి గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించండి అంటూ ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. ముఖ్యంగా అధికారులు పని తీరు మార్చుకోండి అని ఎంపిపి దువ్వూరు సుజాతమ్మ ముందు ఆందోళన చేశారు. డీవి సత్రంలో విద్యుత్ శాఖ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు చుట్టంలా వచ్చి వెళ్లుతున్నారని ఆందోళన చేశారు. గ్రామాలలో ఎన్నో విద్యుత్ సమస్యలు పేర్కొని పోతుతున్నాయని ప్రజా ప్రతినిధులు ఎన్ని సార్లు తెలిపిన పట్టించుకోవడం లేదన్నారు. గతంలో పలుమార్లు సర్వసభ్యా సమావేశంలో వీరు తీరుపై అసంతృప్తి వక్తం చేస్తున్న మారడం లేదని వాపోయారు. అనంతరం మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పనిచేయాలన్నారు.ఇకనైనా అధికారులు పద్ధతి మార్చుకొని గ్రామాల్లో పెండింగ్ ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. వీరితోపాటు తహశీల్దారు శైలకుమారి, ఎంపిడివో, తదితరులు ఉన్నారు.

అధికారులా...నాయకులా....సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి

సర్వసభ్యా సమావేశానికి హాజరు కావలసిన అధికారులు నాయకుల్లా హాజరై వెంటనే అక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు సమస్యలను ఎత్తి చూపుతుండగానే ఆరోగ్య శాఖ అధికారులు సమావేశ మందిరం నుండి వెళ్లిపోవడం చాలా దారుణమన్నారు. గతంలో డీవిసత్రం ఆరోగ్య కేంద్రం ఎంతో మంది పేదలు వచ్చి వైద్యం చేసుకొనే వారు.నేడు ఈ ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు నిరలక్ష్యం పేదవారు ప్రవేటు ఆసుప్రతికి పరుగులు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా విద్యుత్ శాఖ అధికారులు నిరలక్ష్యం ఎంత మంది రైతులు బలి అవుతున్నారు. ముఖ్యంగా సచివాలయం క్రింద ఎంపిక చేసిన జూనియర్ లైన్‌మెన్‌లను కూడా సచివాలయ పరిధిలోని గ్రామాలోకి విద్యుత్ సమస్యలకు ఉంచకుండ మరోక పనులు చేయించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. వీరితో పాటు సర్పంచ్‌లు గోపిరెడ్డి, మధుసూధన్ రెడ్డి, మురళిరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఉక్తలేఖన పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీ సత్యసాయి సేవాసమితి వారి ఉక్తలేఖన పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. స్థానిక శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి శ్రీ కాళహస్తి వారు శ్రీ సత్య సాయి బాబా జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్సే రైటింగ్ పోటీలలో విజేతలుగా నిలిచారు. పాఠశాలలోని 8, 9, 10వ తరగతి విద్యార్థులు కె. రుష్మి, సి.కుసుమాంజలి మొదటి బహుమతి, జోహ్నా, కె.వేదాంత్- రెండవ బహుమతి, కె.డింపుల్, సి.డిలీప్ కుమార్ - మూడవ బహుమతి పొందారు. గెలుపొందిన విద్యార్థులకు భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి వారు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.రూపాదేవి మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలోను ముందంజలో ఉంటారని తెలుపుతూ, విజయాన్ని సాధించినటువంటి విద్యార్థులను అభినందించారు. ఎ.జీ.యమ్ సురేష్ మాట్లాడుతూ ప్రావీణ్యత గల విద్యార్థులకు ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో డీన్. సుబ్రమణ్యం, ఇన్చార్జులు త్రివిణి, వంశీ, మోహన్, భారతిలు పాల్గొన్నారు.

ఓటరు అక్షరాస్యతను ప్రోత్సహించడానికే అవగాహన సదస్సులు

విశాలాంధ్ర-సత్యవేడు: ఓటర్లలో అక్షరాస్యతను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు సత్యవేడు తహసిల్దార్ సుబ్రహ్మణ్యం చెప్పారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, దాసుడిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ పరంధాం అధ్యక్షతన ఓటరు అక్షరాస్యత, ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ రవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వయసు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత బిఎల్వోలు వద్ద, రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తులు అందుబాటులో ఉందన్నారు. వీటిని పూరించి సమర్పిస్తే ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు వయసు నిండుతున్న వారందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలనలో మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ఓటరే కీలక భూమిక పోషించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మినీ గోకులం షెడ్ల పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-చౌడేపల్లి: ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మండలానికి మంజూరైన 50 మినీ గోకులం షెడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో లీలా మాధవి అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గోకులం షెడ్ల నిర్మాణం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసంగిస్తూ పాడి పశువుల షెడ్లు మంజూరైన రైతులు కాంట్రాక్టర్లతో సంబంధం లేకుండా సొంతంగా 40 రోజుల్లో షెడ్లు నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతలు మేరకు నాణ్యతతో రాజీ లేకుండా పనులు చేపట్టాలని సూచించారు రైతులు నాలుగు దశల్లో పనులు చేసుకుంటే చేసిన పనులకు ఎప్పటికప్పుడు రికార్డు చేయించి బిల్లులు చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు మంజూరు చేయమని స్పష్టం చేశారు. ఈజీఎస్ ఏపీవో రెడ్డమ్మ ప్రసంగిస్తూ లబ్ధిదారులు గోకులం షెడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. షెడ్లలో ఒక విద్యుత్ దీపం ఫ్యాన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పూర్తి చేసుకున్న రైతులందరికీ సకాలంలో బిల్లులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు దినేష్ రెడ్డి పవన్ కుమార్ మండలంలోని పాడి రైతులు పాల్గొన్నారు.

భూసమస్య పరిష్కరించాలంటూ నిరసన

విశాలాంధ్ర-కోట: కోట మండలం రుద్రవరం గ్రామానికి చెందిన షేక్ జమీల ఆధీనంలో ఉన్న అనాదీనం భూమిని షేక్ ఫయాజ్ అనే వ్యక్తి ఆక్రమించుకుని ఇబ్బందులు గురిచేస్తున్నాడని బాధితురాలకు న్యాయం చేయాలంటూ శనివారం సిపిఐ నాయకులు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర రైతుసంఘం కమిటీ సభ్యులు షేక్ షాన్ వాజ్ మాట్లాడుతూ రుద్రవరం గ్రామానికి చెందిన జమీలకు చిట్టేడు గ్రామంలో సర్వే నెంబరు 297-2లో 0-71 సెంట్లు పట్టా భూమి, దాని ప్రక్కనే 40 సెంట్లు అనాదీన భూమి ఉంది దానిని షేక్ ఫయాజ్ గత 15 సంవత్సరాలుగా కౌలుకు తీసుకొని కౌలు సరిగా చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నాడని అంతేకాకుండా బాధితురాలికి తెలియకుండా బోరు వేశాడని అదేమని అడిగితే అనాదీనం భూమి నాది అంటూ బెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. అధికారులు విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేయాలని తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్డి సిరాజ్, ఇన్ షాఫ్ జిల్లాసమితి సభ్యులు షేక్ హుస్సేన్ బాషా, యువజన సంఘం నాయకులు షేక్ షబ్బీర్ బాధితులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవంను శనివారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీకాళహస్తి ఎన్ఎస్ఎస్, సెట్విన్ డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ అఫైర్స్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్త్రీ పైన హింసను వ్యతిరేకిస్తూ చర్చ కార్యక్రమం ఏర్పాటు చేసి, అనంతరం పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వి.కె. దీన దయాళ్, సెట్విన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.శివకుమార్ నాయక్, ఫిజికల్ డైరెక్టర్ ఎ.నరసింహారావు పాల్గొన్నారు.

తెలుగు గంగ నీటిని కింద రైతులకు విడుదల చేసిన ఏఈ పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర-చిట్టమూరు: విశాలాంధ్ర తెలుగు గంగ నీరు మెయిన్ బ్రాంచ్ 7వ కాలం నుండి 6వ బ్రాంచ్ కెనాల్ కి వస్తున్న నీటిని మధ్యలో కొంతమంది రైతులు కాలవకు అడ్డుకట్లు వేసి కింద ఉన్న రైతులకు నీటిని పంపక పోవడంతో యాకశిరి గ్రామాలకు చెందిన రైతులు నాయుడుపేట తెలుగు గంగ ఏఇకి వినతి పత్రం సమర్పించేందుకు వెళ్లగా అందుబాటులో ఉన్న ఏఈ పూర్ణచంద్రరావు వినతిపత్రం తీసుకొని వారి వెంట సమస్యను పరిష్కరించేందుకు కాలువకు అడ్డుగా కట్టవేసి ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. రైతులు తెలిపిన వివరాలు మేరకు అరవ పెరిమిటి కల్వర్టు నుండి కోగిలి చెరువు వరకు 6వ బ్యాచ్ కాలువ నుండి తెలుగు గంగ నీరు రావాల్సి ఉండగా ఈ వస్తున్న నీటికీ అడ్డంగా పుదురు గ్రామానికి చెందిన కొంతమంది రైతులు జెసిబి ని తీసుకుని వచ్చి కాలువకు అడ్డుగా కంపచెట్లు కొట్టివేసి ముళ్లపొదల మీద భారీగా మట్టి కొట్టి వేయడంతో కింద ఉన్న రైతులు యాకసిరి పాటిమిట్ట, ఎల్లసిరి, కోగిలి, అద్దెపూడి రైతులకు నీరు కిందికి రాకపోవడంతో ఏఈ పూర్ణచంద్రరావు పుదురు గ్రామ రైతులను పిలిచి కాలువకు కట్టలు వేయడం తప్పని ఇంకోసారి ఇలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యాకసిరి రైతులకు నీరును విడుదల చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

వివాదస్పద భూమి పరిశీలన

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం లోని పెద్ద కొండామారి రెవెన్యూ గ్రామ లెక్కల పైకి వివాదాస్ప దంగా ఉన్న భూమిని తహసిల్దార్ హనుమంతు శనివారం పరిశీలిం చారు. చౌడేపల్లికి చెందిన సుబ్బలక్ష్మి సర్వేనెంబర్ 1173లో 4 ఎకరాలు అదేవిధంగా 1286/1లో 3.20 ఎకరాల భూమికి సంబంధించి వివాదం నడుస్తోందని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో శనివారం సిబ్బందితో తరలి వెళ్లి ఆయా భూములను పరిశీలించారు. వాటిని సర్వే చేసి సంబంధిత రికార్డును ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళు తున్నట్లు వివరించారు మండల సర్వేయర్ గుణశేఖర్ వీఆర్వోలు మల్లికార్జునరెడ్డి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఫలితాలు అభివృద్ధికి సూచిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు అభివృద్ధికి సూచిక అని బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహారాష్ట్ర ప్రజలు అభివృద్ధిని ఆకాంక్షిస్తూ, దేశ రక్షణని ప్రోత్సహిస్తూ భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించారని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సంతోషకరంగా ఉన్నాయన్నారు. ప్రత్యేకించి మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో 288 స్థానాలకు గానూ ఎన్డీఏ కూటమి 231 స్థానంలో ఆధిక్యం రావడం చాలా సంతోషం అన్నారు. భారతీయ జనతా పార్టీ 149 స్థానాలుకు గానూ 133 స్థానాలు గెలవడం అనేది చాలా విశేషమైన అంశమని చంద్రప్ప పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి విజయం ప్రజా విజయం అన్నారు.

మద్యం సేవించి వాహనాలను నడపరాదు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మద్యం సేవించి వాహనాలను నడప రాదని పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ హెచ్చరించారు. మండలం లోని సింగిరి గుంట వద్ద వాహనాలను ఆయన తనిఖీ చేశారు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు వాహనదారులు సీటు బెల్టు ధరించాలన్నారు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు అనంతరం రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-బాలాయపల్లి: బాలాయపల్లి మండలంలో 18 సంవత్సరాలు నిండిన ఓటు హక్కుకు అర్హులు అయిన వారు అందరూ సమీప పోలింగ్ కేంద్రాల్లో ఓటు నమోదు చేసుకోవాలి అని తహసీల్దార్ పూజారి శ్రీనివాసులు సూచించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ 23, 24 తేదీల్లో సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో బిఎల్వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులును, ఫామ్ 6, 7, 8 లలో దరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేశామని తెలిపారు. జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

ఎంబిఏ ఫలితాల్లో ఆర్‌సిఆర్ బిజినెస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి, కరకంబాడిరోడ్డులోని ఆర్‌సిఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు ఎంబిఏ నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో తమ ప్రతిభను చాటారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నేడు విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ పరిధిలో అత్యుత్తమ ఫలితాలను సాధించడం జరిగిందని కళాశాల అకడమిక్ డైరెక్టర్ వి.రవికుమార్ చౌదరి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, క్రమ పద్ధతిగా తరగతులకు హాజరై చక్కగా పాఠ్యాంశాలు అవగాహన చేసుకుని, పరీక్షలను చక్కగా రాయడం ద్వారా ఉన్నతమైన గ్రేడ్ ర్యాంకులను సాధించడం జరిగిందని అన్నారు.బి.యసస్విని 8.21, సి.మాధవి 8.20, ఎస్.హర్షవర్ధిని 8.18, పి.దివాకర్ 8.08, ఎం.మమత 8.06 జీపిఏ గ్రేడ్ మార్కులు సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అత్యధిక జీపీఏ గ్రేడ్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ వి.రవికుమార్ చౌదరి మరియు కరస్పాండెంట్ ఆర్. శివప్రసాద్ వర్మలు మెరిట్ సర్టిఫికెట్లు, పతకాలను అందజేశారు. ఉన్నత గ్రేడ్ మార్కులు సాధించిన విద్యార్థులను విభాగాధిపతులు వై.నిరీష, పి.లలిత, అధ్యాపకులు సతీష్, మురళి, మాధురి అభినందించారు.

స్మశాన వాటిక రోడ్డు సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం పంచాయతీ సత్తార్ బైలు, పైడిపల్లి, ఇరు గ్రామాల సరిహద్దుల్లో పైడిపల్లి అరుంధతి వాడకి చెందిన ప్రజలు స్మశానానికి వెళ్లే దారి సమస్య దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉంది.ఈ సమస్యను స్థానిక ప్రజలు ఎన్నికల సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఆయన తాను అధికారంలోకి వచ్చిన వెంటనే స్మశాన వాటిక దారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పులివర్తి నాని గెలుపొందడంతో పైడిపల్లి ప్రజలు మరోసారి ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి స్మశాన వాటిక దారి సమస్యను పరిష్కరించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం సి.మల్లవరం టీడీపీ పంచాయతీ ఇన్చార్జ్ మనోహర్ చౌదరి, టీడీపీ నాయకులు భాను, స్థానిక నాయకుల సహకారంతో స్మశాన వాటికకు వెళ్లే దారి సమస్యను పరిష్కరించారు. పైడిపల్లి నుండి స్మశాన వాటిక వరకు 15 అడుగుల రోడ్డును జేసీబీతో చదును చేసి రోడ్డు ఏర్పాటు చేశారు. మరి కొద్ది రోజుల్లోనే సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

26న చిత్తూరు ఎస్వి సెట్‌లో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు ఎస్ వి సెట్ ఇంజినీరింగ్ కళాశాల లో ఈనెల 26వ తేదీన జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా నెహ్రూ యువ కేంద్రాల ద్వారా యువ ఉత్సవాలను నిర్వహించనున్నదని,ఇందు లో భాగంగా ఈనెల 26వ తేదీన చిత్తూరు ఎస్ వి సెట్ ఇంజినీరింగ్ కళాశాల లో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిత్రలేఖనం, వ్యాసరచన, కవిత్వం, ఫోటోగ్రఫీ, సైన్స్ మేళా, వక్తృత్వ , నృత్య పోటీలను నిర్వహించనున్నామని తెలిపారు.15 నుండి 29 సంవత్సరాల లోపు ఔత్సాహికులు తమకు నచ్చిన పోటీలలో పాల్గొన వచ్చునని కలెక్టర్ ప్రకటన లో తెలిపారు.

టీటీడీ పథకాలకు రూ.2.02 కోట్లు విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : చెన్నైకు చెందిన వర్ధమాన్ జైన్ అనే భక్తుడు శనివారం టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.1.01 కోట్లు, ప్రాణదాన ట్రస్టుకు రూ.1.01 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఆ మేరకు దాత డీడీలను శ్రీవారి ఆలయంలో వ్యాసరాజ మఠాధిపతి శ్రీ విద్యాశ్రీశ తీర్థ స్వామీజీ సమక్షంలో టీటీడీ అడిషనల్ ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరికి అందజేశారు.

మంత్రి సంధ్యారాణికి స్వాగతం పలికిన ఎస్‌టిసెల్ నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ఎస్‌టిసెల్ నాయకులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తిరుమల తిరుపతి దేవస్థానానికి దర్శనానికి విచ్చేసిన శుభ సందర్భంగా రేణిగుంట విమానాశ్ర యంలో తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.సుబ్బయ్య, రాష్ట్ర ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి ఆవులముడుగు. కళావతి, టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.

తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా శ్రీమన్నారాయణీయ సహస్ర గళార్చన

- భక్తుల స్తోత్ర సమర్పణతో పులకించిన సప్తగిరులు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమలలోని ఆస్థాన మండపం వేదికగా శ్రీమన్నారాయణ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీమన్నారాయణీయం సహస్ర గళార్చన కార్యక్రమంతో సప్తగిరులు పులకించాయి. ఉదయం పదిన్నర గంటలకు మొదలైన కార్యక్రమం సాయంత్రం ఆర గంటల వరకు నిరాటకంగా కొనసా గింది.1036 శ్లోకాలతో కూడిన శ్రీమన్నారాయణీయం కేరళ రాష్ట్రంలో సుప్రభాత పారాయణగా ప్రాచుర్యంలో ఉంది. తమిళనాడులోనూ ఈ పారాయణ చేస్తోన్న భక్తులు అనేకమంది ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా శ్రీవారి సన్నిధిలో ఈ పారాయణం ఏర్పాటు చేశారు. సుమారు 1200 మందికి పైగా సాధకులు స్తోత్ర సమర్పణ చేశారు. అగ్రేపశ్యామి, సాంద్రాయనం బృందాలు గత రెండేళ్లుగా ఈ పారాయణంపై సాధకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వచ్చాయి. శ్రీమన్నారాయణీయ పారా యణం అభ్యసించిన వారంతా తిరుమల క్షేత్రంలో గళార్చనలో పాల్గొని నృసింహ భజన, హనుమాన్‌చాలీసా, జయజనార్ధన భజన, గోవిందనామాలు, రాధేభజన, పంచరత్న స్తోత్రాలను పారాయణం చేశారు.టీటీడీ అడిషినల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమన్నారాయణీయ సహస్ర గళార్చనలో పాల్గొనడం చాలా సంతోష ంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సాధారణ విషయం కాదని, ఇందుకు కృషి చేసిన అరుణ, టీటీడీ డిఈఓ చంద్ర శేఖర్ లను అభినందించారు. మనుషులకు మానసిక దృఢత్వం చాలా అవసరమని చెప్పారు. ఇలాంటి సామూహిక పారాయణం వల్ల మనకు మానసిక దృఢత్వం ఏర్పడుతుందని తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రూ.4.70 కోట్ల ఎంపీ నిధులతో పల్లె ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర - చిత్తూరు : మహాత్మా గాంధీ ఆశించిన గ్రామ స్వరా జ్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే.. కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పార్లమెంట్ సమావేశాలకు హాజరైయ్యేందుకు ఢిల్లీ వెళ్ళిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళపల్లె ప్రాంతాల ప్రగతి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం కృషిని కొనియాడారు .పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేయ డంతో పాటు, గ్రామ పంచాయతీలకు పూర్వపై భవం తీసుకురావడం పై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎన్నో గ్రామాలను తాను సందర్శించానని గ్రామీణ ప్రాంతాలలో రహదారుల దుస్థితిని గుర్తించినట్లు చెప్పారు. అతుకుల గతుకుల మయమైన రోడ్లను బాగు చేసేందుకు సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలియజే శారు. ఇందుకోసం 4.70 కోట్ల ఎంపీ నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే చిత్తూరు పార్లమెంటు పరిధిలోని కొన్ని గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తికాగా మరికొన్ని నిర్మాణ దశలోనూ. ప్రారంభ దశలోనూ ఉన్నాయ న్నని పేర్కొన్నారు. ఈ సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయితే పల్లె ప్రాంతాల రూపురేఖలు మారతాయని, తద్వారా గ్రామీణ ప్రాంతాలు పురోభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నిధులతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో చిత్తూరు పార్లమెంటును అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానేవ్వకుండా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ఎంపీ తెలియజేశారు.

108 వాహనానికి ఆరోగ్య సమస్య

- తిరుపతి ఆటోనగర్‌లో నెలరోజులుగా విశ్రాంతి తీసుకుంటున్న 108 వాహనం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణ, గ్రామీణ పరిసర ప్రాంతాల్లో రోగులకు, గర్భిణీలకు అత్యవసర వైద్య సేవలు అందించే 108 వాహనం నెల రోజులుగా మరమ్మతులకు గురై రోగులకు వైద్య సేవలు అందించడంలో చేతులెత్తేసింది. అయినా సంబంధిత అధికారులు 108 వాహనానికి మరమ్మతు చేయడం మరిచిపో యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే 108 సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు లేక ఇక్కట్లు ఎదుర్కొంటూ వున్నారు. దీంతో 108 సిబ్బంది సమ్మెకు సిద్ధమవుతున్నామని తెలి పారు. అందువల్ల పుత్తూరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనం అవసరమైతే నారాయ ణవనం, వడమాల పేట, కార్వేటి నగరం, శ్రీకాళహస్తి నుంచి రావాల్సిందే. అంత వరకు అత్యవసర పరిస్థితిలో వుండే రోగులు, రోడ్డు ప్రమాదాలకు గురైనవారు, గర్భిణీ స్త్రీల పరిస్థితి అయోమ యంగా మారి ప్రాణాలకు సంకటంగా మారింది. ప్రతిరోజు సగటున 108 వాహనం ద్వారా కనీసం ఐదు కేసులు కంటే ఎక్కువగా ఉండడం గమనార్హం. ఈ విషయాన్ని 108 వాహనం యొక్క గణాంకాలు స్పష్టం చేస్తూ వున్నాయి. ప్రతి మండలానికి ఒక 108 వాహనం ఉంటుంది. అత్యవసర పరిస్థితిలో ఇతర మండలాల నుంచి 108 వాహనం రావాల్సిన పరిస్థితి నెల కొంది. అందువల్ల జిల్లా వైద్య శాఖాధికారులు చర్యలు తీసుకుని 108 వాహనానికి మరమ్మతు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసు కుని రావాల్సిన అవసరం ఎంతైనా వుంది.

యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం గాజుల మన్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని స్వర్ణముఖి నది లో ఇసుక అక్రమ తవ్వకాలు యదేచ్ఛగా జరుగుతున్న అధికారులు మాత్రం అటువైపు వెళ్లేందుకే సాహసించటం లేదు. అక్రమ తవ్వకాలు చేసిన ఇసుకను ఒక ట్రాక్టర్ ఇసుక సుమారు 3000 రూపా యలతో అక్రమ రవాణా దారులు విక్రయిస్తున్నట్లు సమాచారం. శనివారం సాయంత్రం పిల్ల పాల్యం సమీపంలోని స్వర్ణముఖి నదిలో రెండు జెసిబిలు ట్రాక్టర్లు పెట్టి 20 అడుగుల లోతు ఇసుక అక్రమ తవ్వకాలు నిర్వహించారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక అందిస్తామని అంటున్న ముఖ్యమంత్రి మాటలు ఇసుక అక్రమ రవాణా చేసే వాళ్లకు వరంగా మారింది. తోచిన చోట యంత్రాలు పెట్టి ఇసుక అక్రమ తవ్వకాలు నిర్వహించి అధిక రేట్లకు విక్రయిస్తూ లక్షలు గడిస్తున్నారు. అరికట్టాల్సిన అధికారులు తమకు సంబంధమే లేని విషయం అన్నట్లు మిన్న వేషాలు లెక్కిస్తూ కాలం గడపడం ప్రభుత్వంపై విమర్శలకు తావిస్తా ఉంది. ఉన్నత అధికారులు స్పందించి ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అసంపూర్తిగా ఉన్న మురుగు కాలువలు త్వరగా పూర్తిచేయండి

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర- తిరుపతి : నగరంలో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాలువ లను వెంటనే పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని లీలా మహల్ కూడలి, కరకంబాడి మార్గం, కొర్లగుంట కూడలి, బ్లిస్ కూడలి, తదితర ప్రాంతాల్లో అసంపూర్తిగా, వాహ న చోదకులకు ఇబ్బంది కరంగా ఉన్న మురుగునీటి కాలువలను నగరపాలక సంస్థ, స్మార్ట్ సిటీ అధికా రులతో కలసి శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరిగిన అభివృద్ధి పనులు, వారధి నిర్మాణ పనులు, జరిగిన సమయంలో కొన్ని మురు గునీటి కాలువ పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ కాలువల వలన వర్షపు నీరు వెళ్ళడం లేదని, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీటన్నింటినీ త్వరగా పూర్తి చేయాలన్నారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు, తదితరాలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. నగరంలోని రోడ్లలో ఎక్కడా గుంతలు లేకుండా గడువు లోపు పూర్తి చేయిం చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరిం టెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈ.ఈ.చంద్రశేఖర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.లు రాజు, రమణ, లలిత, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏ.సి.పి.లు బాలాజి, రమణ, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.